# సముద్రం

## ఇస్మాయిల్

దేవుడా! ఈయనొస్తే ఎందుకీ బతుకు దాటి పెట్టావు—అనుకుంది వసుంధర దూరంగా కని పిస్తున్న కృష్ణానదినీ, కొండల్నీ, ఎలక్ట్రిక్ స్తంభాల్నీ చూస్తూ.

ఒంటరి తనపు బాధ తేలు విషంలా మెల్లమెల్లగా ఒళ్లంతా పాకుతున్నట్టుంది.

దుమ్ముతో, పవర్‌హౌస్ పొగగొట్టంలోంచి చిక్కగా గాలికి చిందరవందరగా లేస్తున్న పొగతో ఉక్కిరిబిక్కిరై పోతున్న ఆదివారం సాయంత్రపు సూర్యుడు కొండవెనక ఎర్రటి ఆందోళనని రేపుతున్నాడు.

ఈయనెప్పుడొస్తాడు క్యాంపునుంచి? జీపులో ఇంటికొస్తూ వస్తూ లారీకి గుద్దుకుంటే ఎలా వుంటాడు? ఈసూర్యుడి ఎర్రదనం ఆకాశంలో చిరిగిపోయినట్టు పోతాడా? మెదడేమవుతుంది? 'నేను స్కూల్లో చదివేటప్పుడు నీది గొప్పబుర్రరా' అనేవాడు మా లెక్కల మాస్టరు అని యింకెప్పుడూ గర్వంగా అనలేడు. 'ఇవాళ సినిమా కొద్దు వసుంధరా, చిరాగ్గా వుంది' అని సిగరెట్‌పొగ వొదులుతూ అనలేడు. ఖరీదైన సిగరెట్ కాల్చే పెదాలూ, లండన్ నైట్స్ సెంట్ రాసుకునే శరీరమూ, తెలివితప్ప యింకేం లేనితల—ఏమీ వుండవు. పంగచీరి, ఒక తొడ నెత్తుర్లో తడిసి, తలా, పడుందాకాశరీరం, ఒరిగిపోయిన జీపు కప్పుకుపోయి చావులో—నెత్తుర్లో—మృత్యువు గొప్ప ఆర్టిస్ట్—వెయ్యి పికాసోల కంటే గొప్పది.

'చావుకీ, బతుక్కీ అర్థంలేదువసూ.'' అంటాడు రవి. ప్రపంచంలో దేనికీ అర్థం లేదంటాడేమిటతను? మనుషుల అస్తిత్వాలు అబ్సర్డ్, మీనింగ్ లెస్‌అంటాడే— రవి యివాళ రాత్రికొస్తాడా? రా రవీ! స్వీట్‌రవీ!

''ఏమండీ.... సుదర్శనరావుగారి జీపు లారీకి గుద్దుకుని......'' అని ఆఫీసునుంచి ఫోన్‌వస్తే, సినిమాలో హీరోయిన్‌లాగా 'ఏమండీ!' అని గొంతు ఉలిపిరి కాయితంలా చిరిగిపోయేటట్టు అరవాలా? ''ఛీ! ఛీ! అలా అరవడంచూస్తే నాకుచికాకు'' అని ఒకసారి చావు ప్రసక్తి వచ్చినప్పుడు రవి అంటే— ''అయ్యా! రచయితగారూ! కాస్త మనుషుల్లో బతకాలిమీరు''— అన్నాడాయన.

''అమ్మా! నే వెళ్తున్నా''— వంటమనిషి.

బతికించింది. రవి వస్తానన్నప్పుడు మొన్న ట్లాగా సాకులు చెప్పి దీన్ని తప్పించాల్సిన గొడవ లేదు.

''ఎక్కడికే? రాత్రెవరు పడుకుంటారనిక్కడ?''

''మాఆయనివాళ సినిమాకెళ్దామన్నాడండీ... మా పెళ్లై యివాల్టికి అయిదేళ్లమ్మా...అందుకని'' సిగ్గులు.

దీని మొగుడు దీన్ని సినిమాకు తీసుకు వెళ్తాడు. హాయిగా పక్కన పడుకుని కబుర్లు చెబుతాడు. కావలసినంత తృప్తి, సంతోషం యిస్తాడు..... పో! యూ ఆర్ లక్కీ వుమన్..... లక్కీ.

''సరే! వెళ్లు.''

భోంచేయాలి. ఏ చెత్త యింగ్లీషు నవలో పట్టుకు పడుకోవాలి. దాన్నిండా సెక్స్. జాకెట్లు చిరిగిపోతాయి. శూన్యంలోకి లాకెట్లు పోతాయి... తృప్తి. తృప్తీ.... తృప్తీ.... నాన్సెన్స్.... నాకెందుకు లేదది?

వసుంధరకి చికాకనిపించింది. చర్మం కింద మని షిలో ఎంత నీచమైన మృగం వుంది— అనుకుంది.

సోఫాలో జార్లబడి కూచుంది. పొద్దుట చూచి మడతపెట్టకుండా పడేసిన పేపరు పొడుగ్గావున్న సోఫాకి ఒక మూలగా అలాగే పడుంది. కళ్లు గాబరా పడ్డ గండు చీమల్లాగా పేపరులో అక్షరాలమీద పరుగెత్తాయి:

Hanoi Condemns Us move. U. P. Students stone up buses. Indira denies shift in Vietnam policy. 500 arrested in Punjab raids. Power cut relaxed. Customs seized 1000 tolas gold.....

చదవడం ఆపేసి మనసులో ఉత్తరాలు రాసింది వసుంధర.

డియర్ ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్.. లీవ్ గిన్స్‌బెర్గ్స్ పొయెట్రీ... డ్యాం యువర్ వియత్నాం పాలసీ..... డియర్ ఇందిరాగాంధీ.... యు లుక్డ్ నైస్ వెన్ ఐ సా యూ యిన్ విజయవాడ. హౌ ఐరన్స్ యువర్ శ్యారీ? ఇండియా యిజె పూర్ కంట్రీ.... సిక్ కంట్రీ..... ఓ..... యువర్ గవర్నమెంట్..... ఓ! ఓ!....

రాయాలి. రాయాలి. రవిచ్చిన పెన్నుతో రాయాలి. కొత్త శానిటరీ టవల్సున్న బాక్స్‌లోంచి ఆ పెన్నుని తీసి యింకెక్కడైనా దాయాలి.

వాచీ చూసుకుంది వసుంధర. ఆరున్నరవొస్తుంది. పగలంతా ఏమైపోయింది?

లేచి వెళ్లి లైటాన్సేసింది.

అవులిస్తున్న ఎడారిలా వున్నట్టుంది— గది. కిందికి వేళ్లాడుతున్న పాముల్లాగా— టేబుల్ కాళ్ళు. ఒంటరితనపు ముళ్లకంపలకి సమాధిచేసినట్టు— వాళ్ళు. రవి చెప్పినట్టు అస్తిత్వంలో ఎంత బాధ వుంది! గాయాలు చేస్తుంది అస్తిత్వం....... యివాళొస్తానని మొన్న చెప్పాడు రవి. వస్తాడా? వస్తే బావుణ్ను.

హఠాత్తుగా మళ్లా 'చావు' సంగతి మనసులోకి వచ్చింది వసుంధరకి. చికాకనిపించింది.

చచ్చిపోతే యీ ప్రపంచంతోవున్న కమిట్ మెంట్ పోతుంది. అంతకంటే ఏంకాదు. కాని ఎంత స్వీట్ కమిట్‌మెంట్ యిది? ఇంకోసారి బతకడానికి అవకాశం వస్తే యీ మనుషులందరూ ఏంచేస్తారు? ఎక్కిన కొండేగదా ఎందుకు లెద్దురూ అంటారా? పూర్ మనుషులు! హద్దులు కనిపించని పెద్ద ఖైదులో తిరుగుతూ స్వేచ్ఛగా వున్నామనుకుంటు న్నారు. ఆందోళననీ, భయాల్నీ, ఆయిల్‌కంపు దుమ్మునీ శ్వాసిస్తూ, సిగరెట్ల మధ్య, సినిమా హాళ్లలో, సింగారాల్లో అస్తిత్వాన్ని మరచిపోతున్నా మనుకుంటూ దాన్ని నిరంతరం జ్ఞాపకం చేసు కుంటున్న వాళ్లు....... నేను...... నేనూ యింతే..... మీనింగ్లెస్. అబ్సర్డ్.

అర్థంకాని వెగటేదో అనిపించి వసుంధర భోజనం చేయకూడదనుకుంది. కాని తర్వాత ఆకలేస్తుందని భోజనం చేసేసింది.

బయట సన్నగా చినుకులు పడుతున్నాయి. కింది తలుపులకి గడియపెట్టి మేడమీదకి వచ్చేసింది వసుంధర.


రవి రాడేమో! చినుకులు కాస్త వర్షమైతే! హెల్! చినుకులు చినుకులుగానే వుండాలి. 'చలి వేస్తుందండీ' అని చినుకులు పడుతున్నప్పుడంటే 'రగ్గు కప్పుకో వసూ!.... కప్పనా!' అని రగ్గు కప్పాడాయన. పూర్ ఫెలో! నా కిప్పుడది కావాలి— అని ఆడది నోరుతెరచి అడక్కుండా సటిల్‌గా అంటే అర్థం చేసుకోని మగాడు...... 'మీరు క్యాంపులకెళ్లి రాత్రులు రాత్రులక్కడే వుండిపోతే భయమేస్తోందండీ' అంటే 'పనిమనిషుందిగా— పడుకోమంటే పడుకుంటుంది.... మన అల్సేషియన్ కూడా వుంది కదా....... భయమెందుకు?' అంటాడాయన. 'మా అల్సేషియన్‌కి రోజుకి మూడ్రూపాయలు ఖర్చండీ.... ఈ గులాబీ బెంగుళూర్ నుంచి తెప్పించా. రోటరీ సెక్రటరీ అయినప్పుడు పార్టీకి రెండు

వేలొచ్చి, మూలికి రాలేదంటే నమ్మండి— అంటు న్నట్టు బాల్య, ముక్కలూ, రోటరీ..... మగాడికి ఎంత ఆనిటీనిస్తాయి..... ఈ అల్సేషియన్ గదిని చూసి మొరక్కుండా గదిలో కట్టేయాలి.

మేడమీద వరండాలో కూచుంటే— చీకటి పడ్డాగా గడ్డకట్టుకుపోయినట్టు కొండలు. ఎలక్ట్రిక్ దీపాల వెలుగుని అలలమీద ముక్కలు చేస్తున్న కృష్ణ. పవర్ హౌస్ గొట్టం...వంతెన మీద పోతున్న రైలు బండి చేస్తున్న చప్పుడు.... చికాకు.... విసుగు.....

సోఫాలో నడుం వాల్చింది వసుంధర. నిద్ర పట్టేసింది కొంచెంసేపట్లో. ఉలిక్కిపడి లేచింది తర్వాత,

నిద్దెప్పుడు పట్టింది? మళ్లా ఆలోకం..... ఆయన కారికింద పడిపోయాడు. శవాన్ని— నెత్తురు ముద్దని— పదుగురు మోసుకు తీసుకువెళ్ళి, పెద్ద చిన్న గుంట నక్కుతున్న పెట్టి, మొండి తాటి చెట్టు కింద పడుకోబెట్టారు. గుంటకి ఇవతలి



చెప్పు ఎత్తుగావున్న యింక్ తాటిచెట్టు గాలికి ఆటువ్వగా ఊపుతున్న ఆకులతో లేవగా నిటారుగా వుంది. ఆస్థిర గుంటలోని నీళ్లలో పడుతూ విచిత్రంగా వెన్నెల అందంతో మెరుస్తోంది. ఇంతలో ఆయన శవం లేచికూచుని 'వెన్నావలేదు' అని అరిచింది. ఆకులున్న తాటిచెట్టు మాయమై పోయింది.

కాలింగ్ బెల్ మోగుతోంది... బెల్ విని తను ఉలిక్కిపడి లేచిందో, ఉలిక్కిపడి లేచినప్పుడు బెల్ మోగిందో వసుంధరకి తెలిలేదు.

రవే వచ్చుంటాడు.

కిందికి వెళ్లి తలుపుతీసింది వసుంధర. రవే.... రెయిన్‌కోట్ వేసుకుని.

"ఓనిమిషం ఆగు." అని వెళ్లి అక్కడే తిరుగుతున్న అల్సేషియన్ కుక్కని గదిలో కట్టేసివచ్చింది వసుంధర— "రా! లోపలికి రా!" అంది.

అటూ యిటూ చూసి, గుమ్మందాటి లోపలికి అడుగుడుగులు వేసిన రవి, వసుంధర అతని రొమ్ముల మీద కుతకేయువు? వెనక్కి తొమ్మిన్నుట్టుగా ఆపితే ఆగి, "నిమ్మంపెప్పు నల్లెక్కలా రావే..... నిద్ర పోయావా?" అన్నాడు.

"అవునుగానీ..... జుట్టు బురద గుర్రాలు గమ్మమీద వస్తున్నాయి... బుట్ట ఎక్కడ పని లేయరామా!" అని వెళ్ళి కాళ్ళ తుడుచుకునే తివాచీని కుడికాలితో జరుపుతుంటూచెప్పి బురద గుర్రాల్ని తుడిచేసింది వసుంధర. "రెయిన్‌కోటని బాత్రూంలో వేలాడేసి వస్తాను...." అని రవి దగ్గర రెయిన్‌కోట్‌ని తీసుకుని బాత్రూంలో కొక్కానికి తగిలించి వచ్చింది.

"నువ్వు లావేమో అనుకున్నా రవీ!"

రవి నవ్వుతూ వసుంధర నడుంమీద ఎడంచేయి వేసి మెట్లెక్కుతున్నాడు.

"మై స్వీట్ 'డార్లింగ్!" అంది వసుంధర.

వదులుతున్న కంప్రెస్డ్ గాలిలా ఆవరించిం శరీరంలో.

ఇద్దరూ మేడమీద వరండాలోకి వచ్చారు.

"మన గదిలోకి పోదామా? బయటెందుకూ— చలిగా వున్నట్టుంది." అన్నాడు రవి.

వసుంధర నవ్వింది— పకాలున.

"ఎందుకు నవ్వుతావ్?" ఆశ్చర్యంగా అడిగాడు రవి.

"మనగదిలోకి వెళ్తున్నామని!" 'మనగదిలోకి' వాక్యానికి నవ్వుతూ అంది వసుంధర.

రవి నవ్వేశాడు. వసుంధర నడుంమీది చెయ్యి తీసి జేబులోంచి సిగరెట్ పెట్టె తీశాడు. అందులోంచి సిగరెట్ తీస్తూ వసుంధరతో గదిలోకి నడిచాడు. వసుంధర గదిలో లైటు వేసింది. అతను అగ్గిపుల్ల గీసి సిగరెట్ వెలిగించుకుని గ్రొడెజ్ టేబుల్ ముందున్న కుర్చీలో కూచున్నాడు— సిగరెట్ పెట్టె మీద చూపుడువేలితో టకటక కొడుతూ.

"మంచినీళ్లు కావాలి వసూ."

"తెస్తానుండు."

వెళ్లి గాజుగ్లాసునిండా మంచినీళ్ళు తెచ్చింది వసుంధర.

"అలవాట్లు మార్చుకోవాలి..... టేబుల్ మీద పెట్టండి."

పెట్టింది. "థాంక్ యూ!" అంది నవ్వుతూ, అతనూ నవ్వాడు.

సిగరెట్ పెట్టె నుండి ఎడమ తొడమీద పెట్టుకుని దానిమీద ఎడంచేతి చూపుడు వేలితో మెల్లగా టకటకలాడిస్తూ చూస్తున్నాడు.

"ప్లీజ్! కం డియర్...." అంది వసుంధర కుర్చీ పక్కన నిలబడి.

కుర్చీని చూశాడు రవి. చీరా, జాకెట్— అన్నీ— కుర్చీమీద ఉన్నాగాని తన కళ్ళకు ముడుచుకుపోయిన పట్టు, వాటికి అంటుకుపోయిన్న అందమైన అస్తిత్వం అంటాయి......

"కొత్త బొమ్మలా వున్నావ్" అన్నాడు వసుంధర్ని చూస్తూ.

వసుంధర అతని దగ్గరికొచ్చి ఒళ్ళో తల పెట్టుకోసింది.

అతను సిగరెట్ పిండవదేసి కాలితో తొక్కాడు— పాదం చుర్రుమంటుందేమో అనుకుంటూ.

"ప్లీజ్! డార్లింగ్! రవీ!"

కుర్చీమీదున్న జాకెట్ చీరలకున్న అతని స్లాక్ షర్ట్‌ని, ప్యాంట్‌ని ఆహ్వానించింది.

బట్టలున్న అతనికి ముడతల ముడతల పెద్ద ముద్దపాములా కనిపించింది— అసహ్యం అనిపించింది.

"ఓ! స్వీట్!..... అబ్బా...... చెమట కంపు..... స్నానం చెయ్యలేదా రవీ!" వసుంధరకి ఏదో వెగటనిపించింది. ఉత్సాహం మెట్టు కిందికి జారినట్టనిపించింది.

"పెదాలేకాదు ముద్దు పెట్టుకునే చోటు...." అన్నాడు రవి వసుంధర మాట అసలు వినవట్టే.

పిచ్చికుక్కలాంటి మాటన్నాడు రవి— అనుకుంది వసుంధర. మళ్లా ఉత్సాహం పుంజుకున్నా గాని ఏదో విసుగుమాత్రం గుండెలో ముడి తిరుగుతూనే వుంది.


## తెల్ల మచ్చలకు ఉచిత వైద్యము

శక్తివంతమైన మా ఆయుర్వేద ఔషధము "Swetari" తెల్ల మచ్చలను కొద్ది రోజులలో తొలగించును. సాంఘిక సంక్షేమం కొరకు 1000 రోగులకు ఒక్కొక్క పాకెట్ ఉచితంగా యివ్వబడును. వెంటనే వ్రాయండి.

Sri Krishna Chandra Vaidya (A. P.) P. O. Katrisarai (Gaya)

నేషనల్ ట్రాన్సిస్టర్

జపానుచే కనుగొనబడిన జేబు రేడియో. అన్ని ట్రాన్సిస్టర్లు, లౌడ్ స్పీకర్లు గ్యారంటీ, జపాను తయారీ.



మీ ఇష్ట ప్రకారము ఎక్కడనైనా సంగీతం, వార్తలు వగైరా వినవచ్చు. ప్రపంచమందలి ప్రతి స్టేషన్ స్పష్టంగా వినబడునట్లు గ్యారంటీ. వినటానికి సిద్ధంగా పంపబడును. టార్చి సెల్సుతో పనిచేయును. అనువైనది, అందమైనది. 3 సం॥ గ్యారంటీ. డీలక్స్ నెం. TR 44 ధరరు.72/— వి. పి. పి. ఛార్జీలు రు. 6/—రేడియో లెదర్ కేసు రు.7/50

INDUSCO (WAP-72)
Beat No. 13, Aligarh.

## తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కానీ "మా కేశ్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలు నల్లవిగా మార్చి, ఆటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరుచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—.

Bengal Ayurved Bhawan (56)
P.O. Katri Sarai, (Gaya) India

3 నెలలు ఉచిత బహుమతి.



అందమైన స్త్రీలకు మిక్కిలి నూతనమైన ఆకర్షణీయమైన డిజైనులలో రంగులలో సరిక్రొత్త కాశ్మీర్ ఆర్ట్ చీరెలు వచ్చియున్నవి పెద్ద సైజులలో మాత్రమే లభించును. 1 డీలక్స్—చీరె రు.11లు; 2 రు.20లు; 3 కి రు. 28లు; 4కు రు. 36/— రెండు లేక అంతకు పైచీరెలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజ్ గుడ్డ ఉచితం. మీ ఆర్డరును పోస్టు పార్శిల్ ద్వారా పంపెదము.

ARVIND AGENCIES (WAPT-22)
P. B. 1408, Delhi-6.


# సముద్రం-ఇస్మాయిల్

మంచం దగ్గరకు వెళ్తూ, "వాకిలి బద్దలు చేసేద్దామా!" అన్నాడు రవి.

"నువ్వు మీ రచయితల భాష మాట్లాడుతున్నావ్— చికాకు నాకు."

అతను నవ్వాడు.

"ఆగు... గుక్కెడు మంచినీళ్లు తాగి— దప్పిగా వున్నట్టుంది—" లేచి వెళ్లబోతూ వసుంధర అంటే, "విట్బార్పులాయె మరి!" అన్నాడు రవి.

నవ్వుతూ వెళ్లి గ్లాసులో నీళ్లు సగానికైనా తాగకుండా వచ్చేసింది వసుంధర— సంతోషం ఉబుకుతుంటే— గుండెలో. గొంతులో.

అతను వసుంధర్ని దగ్గరకు తీసుకోబోతున్నాడు: కాలింగ్‌బెల్ రింగ్‌మంది.

ఇద్దరూ వులిక్కిపడ్డారు. గాబరా పడ్డారు. అర్థంకాని చూపులతో మొగాలు చూసుకున్నారు.

గబగబా మంచందిగి కుర్చీ దగ్గరకుపోయారు. ఆదరాబాదరా బట్టల్ని లాక్కున్నారు.

పాములు— అనుకున్నాడు రవి.

కాలింగ్‌బెల్ అలాగే మోగుతోంది.

వసుంధర చికాగ్గా, కోపంగా, అసంతృప్తిగా రవి వైపు చూసింది. కాలింగ్‌బెల్ మోగుతున్న వైపు చూసింది.

"వస్తున్నా!" అంటూ అరచి, "రవి బట్ట లేసుకో తొరగా.."— లంగా వేసుకుంటూ— "ఆయనగాని కొంపతీసి....."— 'బ్రా' వేసుకుని, జాకెట్ తొడుక్కుని— (రవి ప్యాంట్ తొడిగేసుకున్నాడు— అండర్వేర్‌ని ప్యాంటు జేబులోకి కుక్కేసి)— "ఇదిగో..."— జాకెట్టు గుండీలు పెట్టుకుంటూ— "ఈ గదిలోనే వుండు. —చీర కట్టుకుంటూ— (రవి ప్యాంట్ గుండీలు పెట్టేశాడు బనీను వేసుకుని......)— "తలుపే సేస్తా.... మేమూ ఆయనా....."— కుచ్చిళ్లు సరిచేస్తూ— "మా గదిలోకి వెళ్లిపోతాం..."— తల సరి చేసుకుంటూ— (రవి స్లాక్‌షర్ట్ వేసేసుకుని—) — "తర్వాత నువ్వు వెళ్లిపోదువు గాని విల్తాను కుని...."— వెంగు కప్పుకుంటూ— (స్లాక్ గుండీలు పెట్టుకుంటున్నాడు రవి.)— "వస్తున్నా.."

కిందకు వెళ్లబోతూ రవి పూర్తిగా కాల్చని సిగరెట్‌నీ, తను పూర్తిగా తాగని నీళ్లగ్లాసునీ చూసింది వసుంధర—

విట్బార్చి, "రవీ సిగరెట్ బయటపారేయ్." అంటూ అతనున్న గది తలుపుకి బయటినుంచి గొళ్లెంవేసేసి, కిందికి పరుగెత్తింది.

తను కిందపడేసిన సిగరెట్‌ని తీసి సిగరెట్‌పెట్టెలో పెట్టేశాడు రవి. సిగరెట్‌ని కాలితో కింద రాసి నప్పుడైన నుసిని పాదంతో తుడిచేశాడు.

గదిలో గోడలు దగ్గరకు జరుగుతూ తనని జీవసమాధి చేస్తున్నట్టనిపించింది అతనికి. రాక పోయినా బావుండేది. వర్షంపడుతున్నా వచ్చా.... ఛా! ఛా! మదర్స్‌డ్రావు వచ్చుంటాడు— సినిమాలో హీరోయిన్ తండ్రిలాగా— విలన్‌లాగా— ఇంత రాత్రి ఎవడేడవమన్నాడు వీణ్ణి. (టైం చూసుకున్నాడు.) ఎప్పుడో యింకా రెండు రోజులతర్వాత —మంగళవారం— వస్తాడంది వసుంధర..... బ్యాడ్ లక్.... రెయిన్‌కోటూ, బూట్లూ విడిచేస్తుంది వసుంధర? బూట్ల బురద గుర్తులు తుడిచేసింది— మంచిదే అయింది.

గదిలో ఉక్కపోస్తున్నట్టనిపించింది అతనికి. ఫ్యాన్ వేయాలనుకున్నాడు— భయంవేసి వేయలేదు. కొంతసేపాగాక నుదిటనీ, మెడనీ తుడుచుకున్నాడు.

గది తలుపు తెరుచుకుంది.

"బతికాం.... ఆయనకాదు.... పెరిగ్రాం..... రేపొస్తున్నారు..... మీ ఫ్రెండ్ క్రిష్ణ కూడా వస్తున్నాట్ట....." గదిలోకి వచ్చి అంది వసుంధర.

రవేం మాట్లాడలేదు. వసుంధరని చూస్తున్నాడు. ఆమె కళ్లలో అసంతృప్తి, మొగంలో ఏదో చికాకూ కనిపించాయి.

"హా ....."— విట్బార్చి— "కబుర్లేమైనా చెప్పు.... అబ్బ.... ఆ రెయిన్‌కోటూ, బూట్లూ, ఎక్కడ దాయాలో తెలియక చచ్చాననుకో— తీసి కెళ్లి బొగ్గుల్డబ్బాలో పారేసా..... రెయిన్‌కోటుకి మసై వుంటుంది. ఏమనుకోకు....." అని మంచం మీద కూచోబోయి— నెరవేరని కోరిక అక్కడ కూచుంటే జ్ఞాపకం వస్తుందని— కూచోకుండా వెళ్లి టేబుల్‌ముందున్న కుర్చీలో కూచుంది వసుంధర.

రవేం మాట్లాడలేదు. అక్కడ నిలబడివుండటం అతనికి వెగటుగా, చికాగ్గా వున్నట్టనిపించింది. "వెళ్లిపోతా వసూ!"— అనాలనుకున్నాడు. అనలేకపోయాడు. మగతనాన్ని కించపరచే మాటది— వసుంధర దృష్టిలో చులకనైపోవాలి. నేనుమగాణ్ణి.

తను పూర్తిగా తాగని గ్లాసులో నీళ్లని చూసి, అంతకుముందు రవి కిందపడేసిన సిగరెట్ అక్కడ వుందేమోనని చూసింది వసుంధర.

"కూచో." అంది.

"నే వెళ్తా. ఒంటి గంటవుతోంది."

"నీ యిష్టం."

"స్వీట్! డార్లింగ్! ఉండబ్బా!" అంటూ తన భుజాలమీద చేతులువేసి మంచం దగ్గరకు లాగుతూ అడుగుతుందేమో అనుకున్నాడు రవి. మళ్లా అతనికి చికాకనిపించింది. కుర్చీలూ, మంచం, గోడలూ— గదిలో వున్నవన్నీ— పచ్చి కుళ్లి కంపుకొడుతున్న కుక్కలాగా అనిపించాయి. వెగటేసుకు వచ్చింది.

"వెళ్తా మరి."

"రేపు సాయంత్రంరా! ఆయనా క్రిష్ణా వస్తున్నారు గదా. అంతా కబుర్లు చెప్పుకోవచ్చు."

"సరే."— రవి గదిలోంచి బయటకు నడుస్తుంటే అతని వెనకే నడిచింది వసుంధరకూడా. ఇద్దరూ కిందికొచ్చారు. కింద చిన్న బల్బు మసగ్గా వెలుగుతోంది.

"నీ రెయిన్‌కోటూ, బూట్లూ తెస్తానుండు." అని వెళ్లి వాటిని తీసుకొచ్చింది. రెయిన్‌కోటుని అందుకుని చేతిమీద వేసుకుని, బూట్లు వేసుకున్నాడు రవి.

వసుంధర తలుపుతీసింది. బయట చినుకుల్లేవు. ఆకాశం నల్లగావుంది. బయటికి వెళ్లబోతూ రవి వసుంధరని ముద్దు పెట్టుకోబోయాడు.

"నో రవీ! ప్లీజ్!" అతని మొగానికి చెయ్యి అడ్డుపెడుతూ అంది.

రవి కొంచమే కాల్చిపారేసిన సిగరెట్టూ, తను

కొంచెమే తాగి వదిలేసిన మంచినీళ్లగ్లాసూ వసుంధర కళ్లముందు మెరిశాయి.

"ఓకే! వెళ్తామరి." అని రవి అటూయిటూ చూసి పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ వెళ్తుంటే, కొంచెం దూరంగావున్న ఎలక్ట్రిక్‌స్తంభం లైటు వెలుగులో అతని నీడ పొడుగ్గా కనిపిస్తూ అతను వెళ్తున్నకొద్దీ పొట్టదై పోతుంటే చూసి చిరునవ్వు నవ్వుకుంది వసుంధర.

తలుపువేసి, వెళ్లి గదిలోవున్న ఆల్సేషియన్ కుక్కని వదిలింది. మేడ మీద గదిలోకి వెళ్లింది. తలనొప్పిగా వున్నట్టుంటే వెళ్లి మంచంమీద పడుకుంది అసంతృప్తీ, నిరాశా గదిలో నిండిపోయాయనిపించింది.... రవి తనూ బట్టల్ని కుప్పగా పడవేసిన కుర్చీ దగ్గర, కింద, అరచేయంతవున్న చిన్న నోటు బుక్కు కనిపించింది. మంచం దిగి వెళ్లి పుస్తకం తీసి చూసింది. కొత్త నోటు బుక్కు. రవిది. పుస్తకంలో మొదటి పేజీమీద 'రవి' అని వుంది. లోపల ఏవన్నా రాసుందేమోనని తర్వాత పేజీలు తిప్పింది. మూడో పేజీలో—

| | |
|---|---|
| 'యూనీ ఫ్రెంచ్<br>స్కూటర్<br>యార్డ్లీ పౌడర్<br>పాకోబా చీర<br>లిబర్టీ బ్రా | కొన్లెను. |

ఇవన్నీ— యింకా ఎన్నో వుంటేగాని తనకు అస్తిత్వం వుంటుందనుకుంటుంది ఆడది. మొగాడి మీద ఆడదాని ప్రేమకు యివన్నీ పునాదులు. ఇన్నీ యిచ్చి — ఆడదాని కామం తీరేట్లు చేయాలి మగాడు. లేకపోతే వాడికి అస్తిత్వంలేదు ఆడదాని దృష్టిలో. మీనింగ్లెస్.... కథరాయాలి.'

ఇంకో రెండుపేజీల తర్వాత—

"Marriage is popular because it combines the maximum of temptation with the maximum of opportunity—Shaw"

దాని కిందే—

'విజయవాళ్లో ఎండలు, కొండలు, మండలు—

దాని తర్వాతపేజీలో

"దట్టమైన అడవులలోని నిగూఢరహస్యాలు
దాచుకున్న కన్నులు కలదానా అడదానా......
నాకు తల్లివి చెల్లెలివి చెలివి
నన్ను కౌగలించుకున్న పెద్ద పులివి."
ఎంత బాగా చెప్పాడు తిలక్—'

ఆ తర్వాత పేజీల్లో ఏం రాసి లేదు.

ఆ నోట్‌బుక్కుని బయటకు విసిరి పారేయాలనుకుంది కానీ రవి అడుగుతాడేమోనని దాన్ని దిండుకింద పడేసి— పడుకుంది.

మరునటి రోజు పొద్దుట వస్తారనుకున్న క్రిష్ణా, సుదర్శనరావూ రాలేదు.

సాయంత్రం వస్తాడనుకున్న రవీ రాలేదు.— ఎందుకో— వసుంధరకి అంతుపట్టలేదు.

సాయంత్రం అయిదింటికి క్రిష్ణా, సుదర్శనరావూ వచ్చారు— విచారం కనిపిస్తున్నముగాల్తో.

"వసూ! మన రవి చచ్చిపోయాడు." మెల్లగా అన్నాడు సుదర్శనరావు.

"రవా? ఎట్లా!" అంది వసుంధర ఆశ్చర్యంగా. 'రాత్రేకదా వచ్చాడు' అనేయాలన్నంత ఆవేశం వచ్చింది వసుంధరకి. 'మన రవి' అనుకుంది— తర్వాత. అతని కళ్లూ, కాళ్లూ, పెదాలూ, తొడలూ — అన్నీ యిప్పుడు మట్టి. వాటికిప్పుడు అర్థం లేదు. మట్టి. మీనింగ్లెస్.

"ఆత్మహత్య చేసుకున్నాట్ట.... ఏదో పుస్తకం పబ్లిష్ చేసే సంగతి వాడితో మాట్లాడాలని బయల్దేరొచ్చాడుక్రిష్ణ. మధ్యాహ్నం మేంవస్తూవస్తూ వాణ్ణి పలకరించి వద్దామని వాడింటి దగ్గర జీప్ ఆపాం.... గుంపూ...... ఏడుపులూ......" సుదర్శనరావు చెప్పుకుపోతున్నాడు.

"ఏమొచ్చిందని ఆత్మహత్య చేసుకున్నాడు.... బుద్ధిలేని మనిషి...." శానిటరీటవల్సున్న బాక్సులో వున్న రవిచ్చిన పెన్నూ, దిండుకిందున్న అతని నోటుబుక్కూ మురికి కాలవలో ఎక్కడైనా పారేయాలి— ఈయన లేనప్పుడు చూసి—

"వాడిపెళ్లాం— ఆడదాని అవసరం ఏమిటో తెలీనివాడివని— అందుకని ఇంకో మగాడితో వెళ్లిపోతున్నానని— వీడికో చీటి రాసిపెట్టి లేచిపోయిందట నిన్నరాత్రి..... గొడవ గొడవగా చెప్పుకుంటున్నారందరూ.... ."

"నిన్నరాత్రా?" అంది వసుంధర.

కొంచెమే కాల్చిన సిగరెట్టూ, కొంచెమే నీళ్ళు తాగి వదిలేసినగ్లాసూ వసుంధరకి మళ్లా జ్ఞాపకం వచ్చాయి. ఇక్కడ మేం యిద్దరం చికాకుగా అసంతృప్తిలో వున్నప్పుడు అవిడెళ్లిపోయుంటుంది. హెల్.

"అవమానమని వాడు వురిపోసుకున్నాడు. వాడి తల్లీ చెల్లీ ఒకటే ఏడుపు.....ప్చ్... మంచి మిత్రుడు పోయాడు" అన్నాడు సుదర్శనరావు— మాట్లాడవలసింది అంతే అన్నట్టుగా.

క్రిష్ణ తలవంచుకుని కొంచెంసేపూ, తలెత్తి కొంచెంసేపూ ఒక కాలిమీదనుంచి యింకో కాలి మీదికి బరువు మార్చుకుంటూ నిలబడివున్నాడు.

"పర్లేదండి.... ఆ సంగతులు తర్వాత మాట్లాడుకోవచ్చుగానీ.... స్నానాలు చేద్దురుగాని పదండి.... పాపం క్రిష్ణగారు షాక్ తినేసినట్టున్నారు— ఏమండీ?" నవ్వుతూ అంది వసుంధర.

"అఁ హఁ ! ఏంలేదండీ!" అన్నాడు క్రిష్ణ.

"ఒరే క్రిష్ణా! మేడమీదకెళ్ల— బాత్రూంది కెళ్లి నిమషంలో వచ్చేస్తాను." అన్నాడు సుదర్శనరావు.

క్రిష్ణ మెల్లగా అడుగులేస్తూ మేడమీదకి వెళ్లాడు.

సుదర్శనరావు బాత్‌రూంలోకి అడుగు పెట్టబోతుంటే వెనకనుంచి అతని భుజాలు పట్టుకుని బాత్‌రూంలోకి వచ్చింది వసుంధర. ఎడంచేత్తో బాత్‌రూం తలుపు మూసుకునేట్టు తోసింది. సుదర్శనరావుని గట్టిగా కౌగిలించుకుంది. మెడ మీద ముద్దుపెట్టింది.

"మీరు..... మీరు.... ఎంత మంచివారండీ—" అంది.

"ఎందుకట?" నవ్వుతూ అని, వసుంధరవైపు తిరిగాడు సుదర్శనరావు.

ఎందుకో ఎట్లా చెప్పను. నో. ఈయన మనిషి.

"మీరొచ్చేశారుగా." అంది. ఈసారి అతని మడుటిమీద ముద్దుపెట్టింది.

"అబ్బ! మరీ బాత్రూంలో ఏమిటిది— చికాగ్గా!" అన్నాడు సుదర్శనరావు.

వసుంధరకి ఆ మాటకి చికాకనిపించింది. ఈయనో మళ్లా మామూలే— స్విచ్‌వేసినా వెలగని బల్బు— అనుకుంది—

కాని—

"మీరు మంచి వారోచ్...." అని సుదర్శనరావు బుగ్గమీద చిటికేసి బాత్‌రూంలోంచి బయటికొచ్చేసింది.

వెళ్లి టేబుల్‌మీదున్న రేడియో ఆన్చేసింది.

